

2028 డిసెంబర్ నాటికి
అమరావతి ఐకానిక్ భవనాలు


# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




టాంజానియాకు టెక్నాలజీ సహకారం..
ముందుకొచ్చిన తెలంగాణ


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 19 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08 ఆదివారం 15-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్..

# అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- ఓటీపీ ఉంటేనే సిలిండర్..
- రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరిగింది.
- ప్రజలు ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.



రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొనగా, మంత్రి నాదెండ్ల మనోహర్ మిగతా 2లో

### యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు

## సృష్టిస్తున్న కాంగ్రెస్



కాంగ్రెస్ విదేశీ శక్తుల కీలుబొమ్మ: ప్రధాని మోదీ

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్న ప్రస్తుత తరుణంలో, దేశ ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలను పణంగా పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు.

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్న ప్రస్తుత తరుణంలో, దేశ ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలను మిగతా 2లో

### మీ రూ.3.27 లక్షల కోట్ల

# అప్పులకు లెక్కలివిగో

### హెరిటేజ్ మెషినరీ అప్‌గ్రేడ్ కోసం రూ.200 కోట్లు

- అప్పులు రూ.1.05 లక్షల కోట్లేనని లేఖ ఇప్పించు..
- ఇరవై నెలల కూటమి పాలనలో కేవలం రూ.1.05 లక్షల కోట్ల అప్పులే చేశామని, ఏనాడూ నెట్ బారోయింగ్ సీలింగ్ (ఎన్బీసీ) అధిగమించలేదని చెబుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి ఇవే మాటలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శితో రాయించి అధికారికంగా ప్రకటన విడుదల చేసే దమ్ముందా అంటూ కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని పేర్ని వెంకట్రామయ్య (నాని) సవాల్ చేశారు.




ఇరవై నెలల కూటమి పాలనలో కేవలం రూ. 1.05 లక్షల కోట్ల అప్పులే చేశామని, ఏనాడూ నెట్ బారోయింగ్ సీలింగ్ (ఎన్బీసీ) అధిగమించలేదని మిగతా 2లో

## వీళ్ల వల్ల రాష్ట్రానికి ఏం మేలు జరిగింది



- బీఆర్ నాయుడు విషయంలో చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదు?: లక్ష్మీపార్వతి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వల్ల రాష్ట్రానికి ఏం మేలు జరిగిందని వైసీపీ మహిళా నాయకురాలు నందమూరి లక్ష్మీపార్వతి ప్రశ్నించారు.
- రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై ఆమె మండిపడ్డారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వల్ల రాష్ట్రానికి ఏం మేలు జరిగిందని వైసీపీ మహిళా నాయకురాలు నందమూరి లక్ష్మీపార్వతి ప్రశ్నించారు.రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై ఆమె మండిపడ్డారు. మిగతా 2లో

### ఏ సమస్య ఉన్నా

# నాకు చెప్పొచ్చు

### గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా

### మాట ఇచ్చాం.. పనులు చేస్తాం..

- పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం.
- ఏ సమస్య ఉన్నా తనతో పంచుకోవచ్చని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.
- అల్లూరి జిల్లా నందిగరువులో పర్యటించిన ఆయన గిరిజనుల తో మాటామంతి నిర్వహించారు.
- వారి సమస్యలను అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్.. ప్రజల కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.
- సరైన రహదారి లేక నందగరువు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తాను మాత్రం తట్టుకోలేకపోయానని చెప్పారు
- గిరిజనులు కష్టాలు చూసి రహదారి నిర్మాణానికి తాను ముందుకొచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు.
- అంతకుముందు ఓనూరు గ్రామంలో పవన్ కల్యాణ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.
- గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కొళాయిని పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించారు.



ఏ సమస్య ఉన్నా తనతో పంచుకోవచ్చని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అల్లూరి జిల్లా నందిగరువులో పర్యటించిన ఆయన గిరిజనుల తో మాటామంతి నిర్వహించారు.ఈ సంద ర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్.. ప్రజల కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. సరైన రహదారి లేక నందగరువు గిరిజనులు తీవ్ర ఇబ్బం దులు పడ్డారని, గత ప్రభుత్వం పట్టించు కోలేదని, తాను మాత్రం తట్టుకోలేకపోయానని చెప్పారు. గిరిజనులు కష్టాలు చూసి రహదారి నిర్మాణానికి మిగతా 2లో

### పలాసలో కిడ్నీ మార్పిడి

## శస్త్ర చికిత్స విజయవంతం



- వైద్యుల బృందానికి మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందనలు
- 53 ఏళ్ల తండ్రి 27 ఏళ్ల కుమారుడికి కిడ్నీ దానం చేయడాన్ని మంత్రి ప్రస్తుతించారు.
- కొండలు, కోనలతో అలరారే శ్రీకాకుళం జిల్లా పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రిగిన కిడ్నీ మార్పిడితో తండ్రి కుమారులిద్దరు కోలుకున్నారని, వైద్యుల బృందానికి నేతృత్వం వహించిన సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజ్ మంత్రికి వివరించారు.

వైద్యుల బృందానికి మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందనలు 53 ఏళ్ల తండ్రి 27 ఏళ్ల కుమారుడికి కిడ్నీ దానం చేయడాన్ని మంత్రి ప్రస్తుతించారు. మిగతా 2లో

## పోర్టులకు దూరంగా ఉండండి

- యూఏఈ వాసులకు ఇరాన్ వార్నింగ్.. ముస్లిం దేశాలు ఏకం కావాలని పిలుపు
- గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది.



గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. దుబాయ్, బహ్రెయిన్ సహా పలు దేశాలపై దాడులకు దిగింది. ఈ నేపథ్యంలో పోర్టులకు దూరంగా ఉండాలని మిగతా 2లో

## త్వరలో భారత్‌కు వస్తానని సందేశం

- భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు.
- భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు.



భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, మిగతా 2లో

## ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన కిమ్

- ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో నార్త్ కొరియా ప్రయోగం కొత్త టెన్షన్‌కు దారితీసింది.
- జపాన్ సముద్ర జలాల్లోకి నార్త్ కొరియా బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది.




ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో నార్త్ కొరియా ప్రయోగం కొత్త టెన్షన్‌కు దారితీసింది. జపాన్ సముద్ర జలాల్లోకి నార్త్ కొరియా బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. మిగతా 2లో

## మన్రేగా పథకాన్ని మోదీ భ్రష్టు పట్టించారు



- మన్రేగా పథకాన్ని ప్రధాని మోడీ భ్రష్టు పట్టించారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.
- అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వెదురుపాలెంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు ఒక వరమని చెప్పారు.

మన్రేగా పథకాన్ని ప్రధాని మోడీ భ్రష్టు పట్టించారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వెదురుపాలెంలో మిగతా 2లో

### గత పాలకులు తప్పులు చేసి గ్యాగ్ ఆర్డర్లు

# తెచ్చుకోవటం సిగ్గుచేటు

### అన్నదాతకు భరోసాగా కూటమి ప్రభుత్వం

### 46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్ల జమ

- ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందించి అండగా నిలిచాం
- వ్యవసాయానికి అండగా త్వరలో ఏఐ అగ్రానమిస్ట్ సేవలు
- రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఏడాదిలో ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.
- కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.
- గౌహతీ నుంచి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతులతో కలిసి వర్చువల్ గా వీక్షించారు.
- "ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రైతులకు అండగా నిలుస్తున్నాం.



రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఏడాదిలో ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గౌహతీ నుంచి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతులతో కలిసి వర్చువల్ గా వీక్షించారు. ప్రధానమంత్రితో కలిసి సీఎం రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతులకు మిగతా 2లో

## గ్యాస్ సరఫరాపై వదంతులు నమ్మొద్దు



- సామాన్య భక్తులకు స్వామివారి దర్శనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.
- ఆమె సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి (సింహాద్రి అప్పన్న) వారిని దర్శించుకున్నారు.

సామాన్య భక్తులకు స్వామివారి దర్శనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే ప్రభుత్వ మిగతా 2లో

# శ్రీ శ్రీ శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి దేవాలయం పునఃనిర్మాణం కోసం భూమి పూజ...!!

ముఖ్య అతిథిగా...!! నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య



**నందికొట్కూరు మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజవర్గం పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ వారు14 లక్షలు మ్యాచింగ్ గ్రాంట్,కూటమి ప్రభుత్వం రూ 56 లక్షల సి.జి.ఎఫ్ గ్రాంట్ ద్వారా మొత్తంగా రూ70 లక్షలతో శ్రీ శ్రీ శ్రీ ఈశ్వర వీరభద్ర స్వామి నూతన దేవాలయ పునఃనిర్మాణంనకు శనివారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవీంద్ర రెడ్డి,తిమ్మారెడ్డి,రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లయాదవ్, గోవిందు,కాంతారెడ్డి,హరినాథ్ రెడ్డి,మల్లీ ఈశ్వర్ రెడ్డి,రామకృష్ణ,సన్నీ, జనార్ధన్,కరీం,ఆదిరెడ్డి,భాస్కరెడ్డి, హరిప్రసాద్,స్వామి,లింగాల.స్వామి,మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 16వ తేదీ నుండి పాఠశాలలకు వంటి పూట బడులు. ఎంఈఓ శ్రీధర్



**మాచవరం మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 16వ తేదీ నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు వంటి పూట నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ శనివారం తెలిపారు. వేసవి తీవ్రత దృశ్య జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ వారి ఆదేశాల మేరకు 16వ తేదీ నుండి ఉదయం 7: 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12: 30 నిమిషాల వరకు పాఠశాలలు నిర్వహించాలన్నారు. అలాగే 10వ తరగతి పరీక్షా కేంద్రాల్లో ఉన్న మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్, జీకే పబ్లిక్ హై స్కూల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలన్నారు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహించిన యడల పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ శ్రీధర్ హెచ్చరించారు అలాగే ఈ పాఠశాల నిర్వహించే విషయంలో సీఆర్పీలు ప్రత్యేక చొరవ చూపాలని ఎంఈఓ కోరారు.

# ఘనంగా మాల మహానాడు తాలూకా అధ్యక్షులు పబ్బతి.శివప్రసాద్ జన్మదిన వేడుక...!!



**నందికొట్కూరు మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజవర్గ మాల మహానాడు తాలూకా అధ్యక్షులు పబ్బతి.శివప్రసాద్ జన్మదిన వేడుక నందికొట్కూరు పట్టణ మాల మహానాడు తాలూకా కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ పబ్బతి.శివప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.మాల జాతి కోసం అయన ఎంతో గాను పోరాడుతున్నారు అన్నారు.అంతేకాకుండా మాలలపై జరుగుచున్న దాడులను,అన్యాయాన్ని,అక్రమాలను ఎప్పటికప్పుడు ఆయన ప్రశ్నిస్తూ మాలలకు అండగా నిలబడిన వ్యక్తి అయన అన్నారు.కావున అయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజవర్గ మాల మహానాడు తాలూకా ఉపాధ్యక్షులు నల్లమల్ల.పుల్లన్న,మాల మహానాడు నాయకులు పాలమర్రి.నాగరాజు మరియు పాత్రికేయ బృందం పాల్గొని జన్మదిన వేడుకను విజయవంతం చేశారు.అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ అయన కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరం పాడులో ఐదు వేల మందికి మహా అన్నదాన కార్యక్రమం



**మాచవరం మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** దేవరంపాడు నేతి వెంకన్న స్వామి నాలుగవ శనివారం తిరునాళ్ల మహోత్సవ వేడుకలు పురస్కరించుకొని మాచవరం గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 5000 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆరే పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఈ మహా ప్రసాదాలను పంపిణీ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. శనివారం నేటి వెంకన్న స్వామి దర్శించుకునేందుకు వేలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు

# మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదకరం. సిఐ భాస్కరరావు



**మాచవరం మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపితే ప్రమాదకరమని అలా చేసిన యెడల వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ భాస్కరరావు హెచ్చరించారు. మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ భాస్కరరావు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే డ్రగ్స్ గంజాయి తరలించిన వాడిన శిక్షలు తప్పవు అన్నారు. అలాగే పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి నడిపిస్తే దానిపై పూర్తి బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమాలు మాచవరం ఎస్ఐ పవన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

## కృష్ణవరంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు





**కాకినాడ జిల్లా కిర్లంపూడి మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు బొదిరెడ్ల సుబ్బారావు ఉమామహేశ్వరి దంపతులచే శ్రీ సీతారామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మణిమ్మ దంపతులు హాజరై సీతారాముల పట్టాభిషేక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కనులు పండుగ నిర్వహించుకున్నామని శ్రీ సీతారాముల పట్టాభిషేకం ధర్మ సంస్థాపనకు, సుపరిపాలనకు ప్రతీక సీతారాముల జీవితం అందరికీ స్ఫూర్తి అని వారి ఆశీస్సులతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీనుమణి బాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మాజీ ఎంపీటీసీ బోదిరెడ్ల పుష్ప రత్నం, పంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, బొడ్డేటి సుమన్, యడల రాంబాబు, శరకణం రాజబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రూ.9 కోట్లతో త్వరలో అభివృద్ధి పనుల ప్రారంభం : ప్రత్తిపాటి

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నుంచి రూ.18 కోట్ల పనులకు పాలనా అనుమతులు.

వర్షాకాలం నాటికి పట్టణవ్యాప్తంగా సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తికావాలి.

8వ వార్డులో రూ.16.20లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లను ప్రారంభించిన ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** త్వరలోనే రూ.9కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నామని, నియోజవకర్గంలోని గ్రామాల్లో తాగునీటి కోసం ప్రభుత్వం రూ.18కోట్లతో పాలనా అనుమతులు మంజూరు చేసిందని, పనిచేసే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి, సంక్షేమం ఎలా జరుగుతాయో కూటమిప్రభుత్వ పనితీరే పెద్ద ఉదాహరణ అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని 8 వ వార్డులో రూ.16.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లను కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎక్కడా రోడ్లు, డ్రైన్ల సమస్య ఉత్పన్నం కాకూడదని, ప్రజలకు అసౌకర్యం లేకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణం చేపట్టాలని ప్రత్తిపాటి సూచించారు. వర్షాకాలం నాటికి పట్టణంలోని సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులన్నీ పూర్తయ్యేలా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని, తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు జయరాం రెడ్డి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, అమరా రమాదేవి, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, కొత్త కుమారి, కునాల ప్రమీల, లక్ష్మీ తిరుమల, జంగా సుజాత, కంచర్ల కరుణ, వార్డు నాయకులు గంగాధర్, సుబ్బారావు, ఆలపాటి వెంకట్రావు, గోరంట్ల శ్రీను, హరిబాబు రెడ్డి, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడి, సాంకేతిక పరిజ్ఞానంతోనే రైతులకు లాభాలు : ప్రత్తిపాటి

జగన్ ఐదేళ్లలో రైతులకు మొండిచెయ్యి చూపిస్తే, చంద్రబాబు వారికి అండగా నిలిచారు

పల్నాడు జిల్లాలో మూడు విడతల్లో 2.40 లక్షల రైతులకు రూ.455.43 కోట్ల సాయం అందించారు

కూటమి ప్రభుత్వ సాయం రైతుల సాగుఖర్చులకు ఉపయోగపడుతుంది.

జగన్ రైతులకు మొండిచెయ్యి చూపిస్తే, చంద్రబాబు ఆపన్నహస్తం అందిస్తున్నారు

ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్కరూపాయి రైతులకివ్వలేదు.. ఒక్క పనిముట్టు అందించలేదు

వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కోలుకోలేని విధంగా జగన్ నష్టపరిచారు

సబ్సిడీలు, రాయితీలతో పాటు, ఆర్థిక సాయం, యాంత్రీకరణ పరికరాలు, నాణ్యమైన విద్యుత్, గిట్టుబాటు ధర అందిస్తోంది

రైతులు పంటమార్పిడితో అధికలాభాలు పొందవచ్చు. పచ్చిమిర్చి, మొక్కజొన్న, బొప్పాయితో లాభాలు పొందామని పలువురు రైతులు చెప్పారు

ఎంపీ లావు, జిల్లా కలెక్టర్ కృతికాశుక్లాతో కలిసి అన్నదాత సుఖీభవ సాయం అందచేసిన ప్రత్తిపాటి

వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించి, రైతలతో మాట్లాడిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

గ్రీన్ హౌస్ లలో ఉద్యాన పంటలు సాగుచేస్తే అధిక లాభాలు వస్తాయి : ఎంపీ లావు

దేశంలో ఎప్పుడు విపత్తులు, సంక్షోభాలు వచ్చినా, ఎప్పుడూ ఆహార కొరత ఏర్పడకపోవడానికి రైతుల కష్టమే కారణం

రాష్ట్రంలో 2 లక్షల మంది రైతులకు ప్రభుత్వం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు అందించింది : లావు

పరిమితికి మించి రసాయనఎరువులు, హానికార పురుగుమందుల వాడకమే వాణిజ్య పంటల ఉత్పత్తులకు ధర లేకుండా చేస్తోంది : లావు

జిల్లా రైతాంగం గ్రీన్ హౌస్ లో ఉద్యాన పంటలు సాగుచేస్తే ఎక్కువ దిగుబడి.. లాభాలు అర్జించవచ్చు : లావు.

ఉద్యాన పంటల రైతులకే ఎక్కువ లాభాలు వస్తున్నాయి : కలెక్టర్ కృతికా శుక్లా

అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ సాయం అందిస్తాం : కృతికా శుక్లా







**చిలకలూరిపేట మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** ఖరీఫ్ సాగుఖర్చులకు ప్రభుత్వం అందించిన అన్నదాత సుఖీభవ సాయం ఉపయోగపడుతుందని, దుక్కిదున్ని భూమిని సాగుకు సిద్ధం చేసే రైతులకు ప్రభుత్వసాయం మేలు చేస్తుందని, ఐదేళ్లు జగన్ రైతులకు మొండిచెయ్యి చూపిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు వారికి అన్నివిధాలా అండగా నిలుస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నాదెండ్ల మండలం ఎండుగుంపాలెంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి రైతులకు అన్నదాత సుఖీభవ సాయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్లు రైతులతో మాట్లాడి, సాగువిధానాల గురించి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అందించే సబ్సిడీలు, రాయితీలపై రైతాంగానికి అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు హాజరైన రైతాంగాన్ని ఉద్దేశించి వారు ప్రసంగించారు

**చంద్రబాబు నాయకత్వం..రైతులకు రక్షణ కవచం : ప్రత్తిపాటి**

కూటమిప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని, చంద్రబాబు నాయకత్వం రాష్ట్ర రైతులకు నిజంగా గొప్ప రక్షణ కవచమని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ ఐదేళ్లపాటు రైతుల్ని నిలువునా మోసగించాడని, ఇస్తామన్నరూపాయి ఇవ్వకపోగా, కష్టపడి రైతులు పండించిన పంట ఉత్పత్తులకు కూడా గిట్టుబాటు ధర అందించలేకపోయాడని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాత సుఖీభవ తొలివిడత సాయం అందించారన్నారు. మూడు విడతల్లో కలిపి పల్నాడు జిల్లాలో 2.40 లక్షల రైతులకు రూ.455.43 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందచేసిందన్నారు. నేడు మూడోవిడత కింద రూ.135.48 కోట్లు అందించామన్నారు.

**పంటమార్పిడితోనే రైతులకు లాభాలు..**

పంటమార్పిడితో పాటు.. సాంకేతిక పరిజ్ఞానంతో సాగు వ్యయాన్ని రైతాంగం తగ్గించవచ్చని, అదనంగా లాభాలు పొందవచ్చని ప్రత్తిపాటి సూచించారు. పలువురు రైతులతో తాము మాట్లాడితే వారు వివిధ రకాల కొత్త పంటలతో లాభాలు పొందినట్టు చెప్పారన్నారు. పచ్చిమిర్చి, బొప్పాయి, మొక్కజొన్నతో ఈ ఏడాది బాగా లాభాలు వచ్చాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ముమ్మాటికీ రైతు పక్షపాత ప్రభుత్వమేనన్నారు.

**రైతులు వ్యాపారుల్లానే ఆలోచించాలి..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలతో రైతులు తమ సాగు భారాన్ని తగ్గించుకోవాలని, కొత్త సాగు విధానాలతో అధిక దిగుబడులు సాధించాలని ప్రత్తిపాటి సూచించారు. కష్టంతో పాటు.. పంట ఉత్పత్తుల విక్రయంలో రైతులు కూడా వ్యాపారుల్లానే ఆలోచించాలని, పెట్టేపెట్టుబడికి తగినట్టుగా లాభాలు పొందడంపై దృష్టి సారించాలని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**చమురు..గ్యాస్ సమస్యను కేంద్రం సమర్థంగా ఎదుర్కొంటోంది..**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తాత్కాలికమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రధాని మోదీ సమర్ధ నాయకత్వం, ముందుచూపుతో సమస్యల్ని అధిగమిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా సమస్యపై మాట్లాడిన ఆయన.. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత కొంతమేర ఉందని, దాన్నికూడా కేంద్రప్రభుత్వం అధిగమిస్తోందన్నారు. సామాన్యుడిపై కొంతమేర భారం పడినప్పటికీ, ప్రభుత్వాలు సమస్యను పరిష్కరిస్తాయన్నారు.

**2 లక్షల మంది రైతులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు : ఎంపీ లావు**

రాష్ట్రంలో 2 లక్షల మంది రైతులకు ప్రభుత్వం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు అందించి ఎప్పటినుంచో ఉన్న సమస్యను పరిష్కరించిందని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయాన్ని రైతులు సాగుకు మాత్రమే వినియోగించాలని ఆయన సూచించారు. దేశంలో ఎలాంటి విపత్తులు, సంక్షోభాలు తలెత్తినా.. ప్రజలకు ఆహారం అందించడంలో రైతుల సాయం మాత్రం ఎప్పటికీ మరువలేనిదని లావు కొనియాడారు. రైతుల కష్టమే మనందరి కడుపు నింపుతోందనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. అలాంటి రైతులకు కొంత చేదోడుగా ఉండాలనే కేంద్రసాయానికి, రాష్ట్రసాయం కలిపి మొత్తంగా ఏటా ప్రతి రైతుకు రూ.20వేల ఇన్ పుట్ సబ్సిడ సాయం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ సాయాన్నిరైతులు సాగుకుమాత్రమే వినియోగించాలని లావు సూచించారు. ప్రభుత్వ ధృవీకరణ పొందిన కంపెనీల నుంచే నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు కొనాలని అప్పుడే రైతులు నష్టపోకుండా ఉంటారన్నారు. గ్యాస్ సరఫరాపై మహిళలు ఎవరూ ఆదుర్దా పడాల్సిన పనిలేదన్నారు.

**రైతులతో పాటు మహిళలకు అందించే పథకాల్ని వారు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ కృతికా శుక్లా**

ప్రభుత్వాలు రైతులతో పాటు మహిళలకు వివిధ పథకాలు, స్వయం ఉపాధి రుణాలు అందిస్తున్నాయని, వాటిని గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. డ్రోన్ల వినియోగంతో సాగు భారం తేలికవుతుందని ముఖ్యంగా పురుగుమందుల పిచికారీ ఎంతో సులభమవుతుందని ఆమె తెలిపారు. రైతులు యాంత్రీకరణ పరికరాలతో సాగును తేలిగ్గా చేయవచ్చన్నారు. ఉద్యాన పంటలతో అధిక లాభాలు వస్తాయని, రైతులు వాటిసాగుకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఆమె హితవుపలికారు. ఈ కార్యక్రమంలో డిఏవో జగ్గారావు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రైతు నాయకులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, గట్టినేని రమేష్, గ్రామ నాయకులు గట్టినేని విజయ్ సాయి , గట్టినేని సుమంత్, గోరంట్ల కోటేశ్వరరావు, నందిగాం నాగబాబు, నెల్లూరి రామారావు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం లో ఘనంగా జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోకవరం మండలం లో ఉన్న ఆశా వర్కర్లకు బియ్యం బస్తాల పంపిణీ



**గోకవరం మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం గ్రామం లో గోకవరం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు స్వీట్స్ పంచి, కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోకవరం మండలం లోని ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల హెడ్క్వార్టర్స్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అలాగే పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు వికలాంగులకు, ఆశా కార్యకర్తలు లకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ బాణాసంచా పేల్చి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అవసరం.

ద్రోణా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్ రావు



**గోకవరం మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** ఆధునిక పోటీ ప్రపంచం లో ప్రతి విద్యార్థికి విద్యతో పాటు ఆధునిక పరిజ్ఞానం అవసరమని ద్రోణా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కంచి మధుసూదన్ రావు అన్నారు. గోకవరంలోని ద్రోణా పబ్లిక్ స్కూల్ లో టెస్ట్ టాపిక్ సైన్స్ ఫెర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు సాంకేతిక పరిజ్ఞానం మరియు మన వికాసం కోసం ఆటలు పాటలు అనేవి చాలా ప్రాముఖ్యమైనవి అని ప్రతి ఒక్క సబ్జెక్టు మీద ప్రత్యేక శ్రద్ధ చూపించి మెరుగైన బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోకవరం పి ఎ సి ఎస్ మాజీ చైర్ పర్సన్ దాసరి తమ్మన దొర,ద్రోణాపబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ భాను ప్రకాష్ దొర, మహాలక్ష్మి సుజాత, ఆమని, కుమారి, జ్యోతి, తరంగణి, పద్మ, ప్రణతి, రాజేశ్వరి, గౌరీ, రమేష్, చైతన్య, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జొన్నగిరిలో ఘనంగా గుంతాదేవి కుమార్తె వివాహం



**తుగ్గలి మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ గుంతాదేవి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి వైఎస్ఆర్‌సిపి నాయకులు కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి భార్య విజయ, పత్తికొండ రామచంద్ర రెడ్డి, నాగరత్నమ్మ, జగన్నాథ్ రెడ్డి, నగేష్, శభాష్ రం హనుమంతు , జడ్పిటిసి పులికొండ నాయక్, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు.

## వేణుతల కాటమరాజు తిరునాళ్లకు బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ రాక

బిసివై పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎలక్ట్రికల్ ప్రభల ఏర్పాటు!






**యర్రగొండపాలెం, మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వేణుతల గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని స్వామి వార్ల తిరునాళ్ల మహోత్సవం ఈ ఏడాది అత్యంత వైభవంగా జరగనుంది. మార్చి 18వ తేదీన నిర్వహించనున్న ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుండి కూడా లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. ఈ పవిత్ర మహోత్సవానికి బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ప్రత్యేక ఆకర్షణగా ఎలక్ట్రికల్ ప్రభలు ఈ ఏడాది తిరునాళ్లలో భక్తులకు కనువిందు చేసేందుకు బిసివై పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎలక్ట్రికల్ ప్రభలను ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది. బోడె రామచంద్ర యాదవ్ గారి పర్యవేక్షణలో, అత్యంత దేదీప్యమానమైన విద్యుత్ కాంతులతో ఈ ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఏర్పాట్ల పరిశీలన రామచంద్ర యాదవ్ గారి పర్యటన మరియు ప్రభల ఏర్పాటుకు సంబంధించిన పనులను పార్టీ ముఖ్య నేతలు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో: సిరి మామిళ్ళ నరేంద్ర బాబు (మార్కాపురం జిల్లా కన్వీనర్) పులిమీ ఆత్మా రాములు (స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్) భోరిగొర్ల విజయవర్ధన్ (అడ్వకేట్) శివ యాదవ్ మరియు ఇతర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. తమ అధినేత రాక సందర్భంగా బిసివై పార్టీ శ్రేణులు, అభిమానులు మరియు యాదవ సంఘం నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి ఈ తిరునాళ్ల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను శనివారం యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఆయన స్వయంగా కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది వ్యవహారం తదితర అంశాలపై రోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అలాగే రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వారికి అవసరమైన వైద్య సేవలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని జనరల్ వార్డు, డయాలసిస్ విభాగం, క్యాజువాలిటీ, రక్త పరీక్షల ల్యాబ్, ఆసుపత్రి పరిశుభ్రత మరియు ఇతర వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి చెవుల అంజయ్య,,మంత్రు నాయక్,కేసనపల్లి మల్లికార్జున,తోట మహేష్ నాయుడు,మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.

రూ.4.50 లక్షలతో అర్ల నుండి కుమ్మర్ల బంధ రోడ్డు కు శంకుస్థాపన.

డోలీ మోత లేని తొలి గ్రామాలుగా ఆర్ల - కుముర్ల మధ్య తొలి రోడ్డు గుర్తింపు.

చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గర్రెంగి రాజేశ్వరి





**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 14 (అఖండ భూమి న్యూస్):**" డోలీ లేని గ్రామాలుగా అభివృద్ధికి నోచుకుంటున్నాయ్ ఆ గ్రామాలు. దశాబ్దలకాలంగా ఈ గ్రామాల ప్రజలు పడిన రోడ్డు కష్టాలు, వైద్యం పొందలేక ప్రాణాలు కోల్పోయిన భాధలు ఎట్టకేలకు తొలగనున్నాయి. కొయ్యూరు మండలం మూలపేట పంచాయితీ పరిధిలో బాహ్యప్రపంచం తెలియని అర్ల నుంచి కుముర్ల కు వెళ్ళే 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామాల ప్రజల కష్టాలని గట్టేకించాలనే ఉద్దేశ్యం తో కూటమి ప్రభుత్వం అధికారంలో వీటిని గుర్తించారు. రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి నేడు పాడేరు లో ఇక్కడ రోడ్డుకు శిలాఫలకాలను ప్రారంభించగా శనివారం చింతపల్లి మార్కెట్ కమిటీ డైరక్టర్ గర్రెంగి రాజేశ్వరి, స్థానిక నాయకుల చేతుల మీదుగా ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం డోలిమోత లేని గ్రామాలను చూడాలని ఒకే ఒక్క ఉద్దేశ్యంతో మారుమూల గ్రామాలలో రోడ్లు నిర్మించడం జరుగుతుందని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిడిజాన అప్పారావు, సర్పంచ్ వెంకటలక్ష్మి, కూటమి నాయకులు శ్రీరాములు, చలపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువు లో మిన్నంటిన జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**పుల్లల చెరువు మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జనసైనికులువీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్ "గర్జనతో మొదలైన వేడుకలు.జనసైనికులు ,నాయకులు వీరామహిళలు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ చేసుకొని, మిఠాయి పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పుల్లల చెరువు మండల అధ్యక్షులు కొఠారి అచ్చయ్య మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయలో మార్పు, సమాజశ్రేయస్సు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎర్పడిన పార్టీ జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు ఉపిరిగా మర్చికొని సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రతి జనసైనికుడికి, వీరమహిళలకు, నాయకులకు అభినందనలు తెలిపారు. పుల్లలచెరువు మండల జనసేన పార్టీ బలోపేతానికి మరింత బలంగా కృషి చేస్తాం అనీ అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాము అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు ఆకుల చిన్న వెంకటేశ్వర్లు, మాజీ-సొవీజ డైరెక్టర్ ఉప్పల హనుమంతరావు, జనసేన మండల నాయకులు ఆర్మీ బుజ్జి, సొవీజ డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు(బుజ్జి), చెవూరి శ్రీను,శెట్టి పెద్దయ్య ,తాటి వీరమ్మ , బొందలపాటి వెంకీ, రమణయ్య,గాదె శివ,కటకం అంజి, లచ్చయ్య, నాగేంద్రబాబు, నాగరాజు,కాసా చిన్నయ్య, కాసా లక్ష్మయ్య, కొండారి వెంకట లక్ష్మయ్య,కొండా ఎలీషా, కాసా గోపి,వాసు, శశి, లక్కీ,తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా జనసంక్షేమం' కోసం జనసేన ప్రస్థానం

వ్యవస్థలో మార్పే జనసేన లక్ష్యం

సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

నరసరావుపేటలో మిన్నంటిన జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు





**చిలకలూరిపేట మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మార్పు కోసం పుట్టిన ఒక నిప్పుకణిక అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం నరసరావుపేటలో పార్టీ ఇన్‌చార్జ్ షేక్ జిలాని ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలాజి మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా 'జనం కోసం - జన క్షేమం కోసం' పవన్ కళ్యాణ్ ఈ పార్టీని ప్రారంభించారని గుర్తు చేశారు.

**యువతే పార్టీకి బలం...**

యువతే పార్టీకి బలం అని, సామాన్యుడి గొంతుకకు విలువనిచ్చేలా పార్టీ నిర్మాణం కొనసాగాలని , ఆ దిశగా అడుగులు వేయాలని బాలాజి సూచించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న మనం, పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న కొన్ని పొరపాట్లను పార్టీ గమనిస్తోందని, వాటికి అతి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట గడ్డ రాజకీయ చైతన్యానికి మారుపేరని, ఇక్కడి నుండే జనసేన గళం పిడుగులా వినిపించాలని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. రాబోయే రోజుల్లో ప్రతి గడపపై జనసేన జెండా ఎగరాలని ఆకాంక్షించారు.

**వ్యవస్థలో మార్పు కోసం ..**

అధికారం మాత్రమే మన లక్ష్యం కాదని, వ్యవస్థలో సంపూర్ణ మార్పు రావాలన్నదే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయమని గుర్తు చేశారు. జనసేన పార్టీ ఏడు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, సనాతన ధర్మాన్ని మంటగలుపుతున్న శక్తులకు ప్రజాస్వామ్య పద్ధతిలో బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిశ్శంకర శ్రీనివాస్ మరియు నాయకులు భారీ సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

## ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత భరోసా ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు

అమలాపురం నియోజకవర్గంలో 52 మంది లబ్ధిదారులకు రూ. 44.98 లక్షల విలువైన (సి ఎం ఆర్ ఎఫ్)చెక్కుల పంపిణీ





**మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** ఆపదలో ఉండి వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న ప్రతి పేదవాడికి మన కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు పేర్కొన్నారు. శనివారం అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని తన క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 52 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 44 లక్షల 98 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను ఎమ్మెల్యే గారు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పేదల ఆరోగ్యం పట్ల అత్యంత మానవీయ దృక్పథంతో ఉన్నారని, వైద్య ఖర్చుల భారంతో ఏ పేద కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో (సి ఎం ఆర్ ఎఫ్ )నిధులను త్వరితగతిన మంజూరు చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. పేదల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆపదలో ఉన్నవారికి భరోసా కల్పిస్తున్నారు. కేవలం వైద్య సాయమే కాకుండా, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు నేరుగా అందేలా మేము నిరంతరం కృషి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి గారికి మరియు ఎమ్మెల్యే ఆనందరావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలోకి తుగ్గలి నవీన్ రెడ్డి ఎంట్రీ... 250 మంది అనుచరులతో విజయవాడకు భారీ తరలింపు

బీజేపీకి తుగ్గలి నుంచి బలమైన చేరిక... నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో శక్తి ప్రదర్శన.

విజయవాడలో బీజేపీ పెద్దల సమక్షంలో నవీన్ రెడ్డి సభ్యత్వం.

తుగ్గలి రాజకీయాల్లో కదలిక... బీజేపీ వైపు నవీన్ రెడ్డి అడుగులు.

25 వాహనాల్లో 250 మంది అనుచరులు... బీజేపీలోకి నవీన్ రెడ్డి ఘన చేరిక.



**తుగ్గలి మార్చి 14 (అఖండ భూమి న్యూస్:** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, బలమైన నాయకత్వం పట్ల ఆకర్షితుడై పార్శ్వి కన్స్ట్రక్షన్స్ ఎం.డి తుగ్గలి నవీన్ రెడ్డి బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. ఆదివారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఆయన అధికారికంగా పార్టీ సభ్యత్వం స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా శనివారం తుగ్గలి మండల కేంద్రం నుంచి సుమారు 25 వాహనాలలో దాదాపు 250 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు విజయవాడకు భారీగా బయలుదేరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో బలమైన నాయకత్వం కలిగిన బీజేపీ పార్టీలో చేరుతున్నట్లు నవీన్ రెడ్డి తెలిపారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తుగ్గలి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, పత్తికొండ మండల అధ్యక్షుడు నరేష్, మద్దికేర మండల అధ్యక్షుడు శంకర్ బాబు, మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణ స్వామి, బీజేపీ జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రంగయ్య, కిసాన్ మోర్చా మాజీ జిల్లా కార్యదర్శి సురేంద్ర, బీజేపీ తాలూకా కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయవాడకు బయలుదేరారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు నక్క.శ్రీనివాసులు








**యర్రగొండపాలెం మార్చి 14 (అఖండ భూమి న్యూస్):**యర్రగొండపాలెం పట్టణంలో శనివారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ అధినేత,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వీర అభిమాని నక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు.పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటారన్నారు. పార్టీలో సభ్యత్వం ఉన్న వారికి ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబం మొత్తాన్ని జనసేన ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పారు. భవిష్యత్తులో పార్టీ ఎక్కువ స్థానాలను కైవసం చేసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బి. క్రిస్టఫర్, రాము, తిమోతి, వెంకటేశ్వర్లు,చెన్నయ,లాలా,అంజి,పాల్గొన్నారు.

## వెంకన్న మరణం న్యాయవాదులకు తీరని లోటు

అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి....



**ఆలేరు మార్చి 14. (అఖండభూమి న్యూస్):** అఖిలభారత న్యాయవాదుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మారుపాక వెంకన్న మరణం న్యాయవాదులకు తీరని లోటు అని అఖిల భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం నాడు వెంకన్న పార్థివదేహంపై సూర్యపేట జిల్లా అధ్యక్షులు ఏ రంగారావు, నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంత శంకరయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు యాదాసు యాదయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య, మాజీ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కోట గోపి, కంచర్ల శరత్, న్యాయవాదులతో కలిసి వెంకన్న పార్థివ దేహం పై పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం వెంకన్న చేసిన కృషిని గుర్తు చేశారు. వెంకన్న చూపిన మార్గంలో పైనుంచి న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమిద్దమని ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వెంకన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## నిర్మాణం పూర్తి చేసుకుంటున్న పులిగడ్డ వారి పాలెం రహదారి

**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు.చెరుకుపల్లి మార్చి 14 (అఖండ భూమి న్యూస్):**



శతాబ్దాల కాలంగా సరైన రహదారి లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు కామినేని వారి పాలెం, పులిగడ్డవారిపాలెం, పొదిలి వారి పాలెం గ్రామాల రహదారి ఎట్టకేలకు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 1.50 కోట్ల రూపాయల నిధులు తో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టారు. సరైన రహదారి లేక ఇన్నాళ్లు ఎన్నో ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కొన్నామని రహదారి నిర్మాణంతో తమ గ్రామాలకు రవాణా సౌకర్యాల ఇబ్బందులు పూర్తిగా తొలగినట్లేనని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నియోజవర్గ శాసనసభ్యులు ,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అయిన అనగాని సత్యప్రసాద్ గారికి రుణపడి ఉంటామని ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 522 కేసులు పరిష్కారం.




**ఆలమూరు,మార్చి 14(అఖండ భూమి న్యూస్):**స్థానిక స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 522 కేసులు పరిష్కారమయ్యాయి. స్థానిక కోర్టుల్లో క్రిమినల్ కేసులకు సంబంధించి 96 కేసులను పరిష్కరించి రూ 21.50 లక్షలు అపరాధ రుసుంను,అలాగే సాధారణ కేసులకు సంబంధించి 426 కేసులు పరిష్కరించి వారి వద్ద నుంచి రూ 75200 అపరాధ రుసుం వసూలు చేసినట్లు కోర్టు అధికారులు, సిబ్బంది తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.జడ్జి జోష్ణ దేవి



**పత్తికొండ అఖండ భూమి న్యూస్ మా ర్చి14:** ప్రజలు తమ ఆరోగ్య సమస్య లను పరిష్కరించుకునేందుకు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి జోష్ణ దేవి తెలిపారు.శనివారం పత్తి కొండ పట్టణంలోని పాతపేట శ్రీ వాసవి కళ్యాణ మండపంలో బార్ అసోసియే షన్ అధ్యక్షులు మధుబాబు ఆధ్వర్యం లో కర్నూలు ఓమ్ని ఆసుపత్రి సహకా రంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాన్ని జడ్జి జోష్ణ దే వి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గ్రా మీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరా లు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉం దన్నారు.ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు.ఈకార్యక్రమంలో న్యా యవాదులు,కర్నూలు ఓమ్ని ఆసుపత్రి డాక్టర్ జ్యోష్ణ,డాక్టర్ పరమేష్,సిబ్బంది పృద్వి,శశిధర్, ప్రజలు పాల్గొన్నారు.

## సకాలంలో సేవలు అందించే ప్రాణదాతలకు అందని వేతనాలు




**ఆలేరు మార్చి 14. (అఖండభూమి న్యూస్):** నిత్యం ప్రజలకు ఆపద సమయంలో సేవలు అందించి, విలువైన ప్రాణాలను కాపాడుతున్న అపర సంజీవని ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందకపోవడంతో వారు పడుతున్న బాధలు వర్ణాతీతం. నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించబడిన 108 అంబులెన్స్ సేవలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రస్తుతం వేతనాలు అందక వారి కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి దాపురించింది. వేతనాలు అందక 108 ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలు పడుతున్న మానసిక వేదనలు అన్ని ఇన్ని కావు. ప్రజా ప్రభుత్వంలో సేవలు అందిస్తున్న ఉద్యోగులకు వేతనాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని పలువురు అంటున్నారు. వెంటనే 108 ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించి, వారి కుటుంబాలను ఆదుకోవలసిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందని గుర్తు చేస్తున్నారు....

# మార్చి 23 నుండి 25 వరకు హైదరాబాదులోని ఇందిరా పార్కు ముందు జరిగే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాంతి కుమార్ పిలుపు...

**హైదరాబాదు మార్చి 14. (అఖండభూమి న్యూస్):** చేనేత కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మార్చి 23 నుండి 25 వరకు హైదరాబాదులోని తీందిరా పార్కు ముందు జరిగే రిలే నిరాహార దీక్షల కార్యక్రమానికి చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ కోరారు. శనివారం నాడు హైదరాబాదులోని సహారా ఎస్టేట్ సమీపంలోని జాతిపిత మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి రిలే నిరాహార దీక్ష కార్యక్రమం సందర్భంగా ముద్రించిన నిరాహార దీక్షల కరపత్రాలను విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతన్న భరోసా పథకం అమలు చేస్తామని ప్రకటించి రెండు సంవత్సరాలు అయ్యిందని గుర్తు చేశారు. తృప్తి పథకంలో చేనేత కార్మికులు బ్యాంకులలో డిపాజిట్ చేస్తున్న ప్రభుత్వం మాత్రం రెండు నెలలు డిపాజిట్ చేసి, చేతులు దులుపుకుందని ఆరోపించారు. జియో బ్యాగ్ ఉన్న చేనేత కార్మికులు మరణిస్తే నేతన్న బీమా పథకం ద్వారా ఐదు లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీ, చేనేత కార్మికులు మరణించి వీరాధిన్నర అయినా నేటి వరకు నేతన్న బీమా అమలు కావడంలేదని అన్నారు. చేనేత కార్మికులు పోరాటం చేస్తేనే నేత కార్మికుల రుణమాఫీ నేడు అమలు అవుతున్నదని చెప్పారు. చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్




రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిగి 13 సంవత్సరాల అయినా నేటికీ ఎన్నికలు జరిపించకుండా చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. చేనేత సహకార సంఘాలకు రుణమాఫీ చేయకుండా, సహకార వ్యవస్థ కుచించుకుపోయి, సంఘాలకు తాళాలు పడుతున్నాయని వివరించారు. పాలక ప్రభుత్వాల విధానాల వలన చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి, వీధిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎన్నికలను నిర్వహించి, పథకాలన్నిటికీ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2026, 27 వార్షిక బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలను చేనేతకు, 2000 కోట్ల రూపాయలు టెక్స్టైల్స్ కు వేరువేరుగా కేటాయించాలని ప్రభుత్వానికి సూచించారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో చేనేత కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ




కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి, సహారా ఎస్టేట్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పెంటయ్య, కోశాధికారి శేఖరయ్య, నాయకులు రాపోలు విశ్వనాథం, ఏ మమత జైపాల్, వై వెంకటేశ్వర్లు, గజం శ్రీశైలం, సిహెచ్ రవికుమార్, దుస్స కుమార్, కే రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జి సి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉద్యోగ, విద్యా, ఉపాధి, సామాజిక కార్యక్రమాలను ప్రారంభిస్తున్నాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 22వ తేదీన మేగా జాబ్ మేళాను కామారెడ్డి పట్టణంలో పార్శి రాములు కళ్యాణ మండపం వద్ద నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శనివారం తెలిపారు.. ఈ జాబ్ మేళా ద్వారా ఐటీ, ఇన్ఫర్మేషన్, హెల్త్, బ్యాంక్, అండర్ గ్రాడ్యుయేట్, బ్యాంకింగ్, ఫార్మసీ, సర్వీస్ సెక్టార్, మార్కెటింగ్ తదితర రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. ఎస్సెస్సి, ఇంటర్, గ్రాడ్యుయేట్, పీజీ విద్యార్థులకు కామారెడ్డిలోనే ఉన్నత ఉద్యోగాలు సంబందించిన ఇంటర్వ్యూ నిర్వహించాలని ఉద్దేశంతో జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 50కిపైగా ప్రముఖ కంపెనీలు, కామారెడ్డి ప్రాంతంలోని వివిధ సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2000 మందికి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం పరిధిలో నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. యువతకు కామారెడ్డి నియోజకవర్గంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం జి సి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, గడ్డం మీది మహేష్, మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,రంగ రమేష్ గౌడ్, సబ్బాని హరికృష్ణ, గంగారాములు,బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్,రాజశేఖర్, సునీల్, అరుణ్, ఉన్నారు.

## అంబారిపేటలో పదవ తరగతి విద్యార్థుల కొరకై ఉచిత రవాణా సౌకర్యాన్ని ప్రారంభించిన అంబారిపేట సర్పంచ్ ఆరుట్ల కవిత అనిల్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** అంబర్ పేట జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల పరీక్షలు దృష్టిలో పెట్టుకొని పరీక్షకు వెళ్లే ముందు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకూడదని ఆలోచించి ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉచిత ఆటోల రవాణా సౌకర్యాన్ని కొబ్బరికాయ కొట్టి స్థానిక సర్పంచ్ అరుట్ల కవిత అనిల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్. సత్య గౌడ్ , అశోక్, శంకర్, స్వామి, అమర్, మనోజ్ ,లక్ష్మీనారాయణ, రవి, బాబు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు ఈ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బహుకరించిన మున్సిపల్ చైర్మన్ బాలమణి







**ఆలేరు మార్చి 14. (అఖండభూమి న్యూస్):** పదవ తరగతి పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులకు శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ పరీక్ష సామాగ్రిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురి కాకుండా పరీక్షలను రాయాలని సూచించారు. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు. తాము కలలుగన్న ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు మొదటి మెట్టుగా పదవ తరగతి పరీక్షలను భావించాలని చెప్పారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సమాజాన్ని అధ్యయనం చేసి, మంచి పౌరులుగా పేరు ప్రతిష్టలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి తేజ, నరేందర్, మహేష్, సంజన, తదితరులు పాల్గొన్నారు...

## టేక్రియల్ లో రంజాన్ కిట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13 వార్డు టేక్రియల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో శనివారం రంజాన్ పండగ సందర్భంగా ముస్లింలకు వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి లలిత ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, పెద్ద పోతన్న గారి రాజేష్, సందీప్, మనోహర్, నరేష్, రాయల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమకు రాష్ట్ర బడ్జెట్లో 1500 కోట్ల రూపాయల కేటాయించాలి

### చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నర్సు డిమాండ్....



**భువనగిరి మార్చి 14. (అఖండభూమి న్యూస్):** చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం, చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన అమలు కోసం త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు 1500 కోట్ల రూపాయలు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వృత్తిదారుల భవనంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశం బోడ ఆంజనేయులు అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న బీమా పథకాలు దాదాపు సంవత్సర నర గడిచిన నిధుల లేనితో ఇప్పటికీ అమలు కావడంలేదని అన్నారు. త్రిప్ట పొదుపు పథకంలో చేనేత కార్మికులు ప్రతినెల ఆర్ డి 1 కదుతున్నప్పటికీ ప్రభుత్వం జమ చేయాల్సిన ఆర్డి 2 లో దాదాపు పది నెలలుగా పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. చేనేత నూతన పెన్షన్ల కోసం నేతన్నలు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. చేనేత కార్మికులు మరణిస్తే చెల్లించాల్సిన ఎక్స్గ్రేషియా సైతం సంవత్సరాలు గడిచిన బాధిత కుటుంబాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ పరిరక్షణకు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్లో 1500 కోట్ల రూపాయలను కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే చేనేత కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు చెన్న రాజేష్, కూరపాటి అంజయ్య, అంబటి రమేష్, రచ్చ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న క్యామ





**హైదరాబాద్ మార్చి 14. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ ల కుమార్తె జాహ్నవి వివాహం యశ్వంత్ రెడ్డి శనివారం నాడు జరిగింది. ఈ వివాహ వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వివిధ ప్రాంతాలలో జరిగిన పవన్ కుమార్ వివాహం కీర్తితో, విక్రమ్ రెడ్డి వివాహం తేజస్విని తో,శంకర్ నాయక్ వివాహం వర్ష తో జరిగింది. బి వివాహ మహోత్సవాలకు ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

భువనగిరి పార్లమెంట్ దీ=రా పార్టీ ఇంచార్జ్,

శ్రీ క్యామ మల్లేష్ గారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులు పవన్ కుమార్ - కీర్తి, విక్రమ్ - రెడ్డి - తేజస్విని, శంకర్ నాయక్ - వర్ష లను,ఆశీర్వదించిన, మాజీ శాసనసభ్యులు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు భువనగిరి పార్లమెంట్ దీ=రా పార్టీ ఇంచార్జ్, శ్రీ క్యామ మల్లేష్ గారు

## మృతురాలి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గొంగిడి



**యాదగిరిగుట్ట మార్చి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ బాబా మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## వెంకన్న మరణం న్యాయవాదులకు తీరని లోటు

### అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి....





**ఆలేరు మార్చి 14. (అఖండభూమి న్యూస్):** అఖిలభారత న్యాయవాదుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మారుపాక వెంకన్న మరణం న్యాయవాదులకు తీరని లోటు అని అఖిల భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం నాడు వెంకన్న పార్థివదేహంపై సూర్యపేట జిల్లా అధ్యక్షులు ఏ రంగారావు, నల్లగొండ జిల్లా కార్యదర్శి అనంత శంకరయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు యాదాసు యాదయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపెల్లి లింగయ్య, మాజీ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కోట గోపి, కంచర్ల శరత్, న్యాయవాదులతో కలిసి వెంకన్న పార్థివ దేహం పై పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం వెంకన్న చేసిన కృషిని గుర్తు చేశారు. వెంకన్న చూపిన మార్గంలో పైనుంచి న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం సంగటితంగా ఉద్యమిద్దమని ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వెంకన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న బోర్డులను తొలగించిన మున్సిపల్ కమిషనర్





**ఆలేరు మార్చి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న వివిధ షాపుల బోర్డులను శనివారం నాడు మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సిబ్బంది తొలగించారు. మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపుల షాపుల ముందు ఉన్న బోర్డులను పరిశిలించి, వాహనదారులకు, పాదచారులకు, ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్న బోర్డులను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందిగా ఉండే ఎలాంటి వాటిని ఉపయోగించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు, షాపుల యజమానులు రోడ్డుకు అడ్డుగా ఎటువంటి బోర్డు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్తక కేంద్రాల నిర్వహకులు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి జగన్ మోహన్, శానిటేషన్ సూపర్ వైజర్లు పి ప్రసాద్, ఏ శివ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

## నిరుపేద కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అపన్న హస్తం



**గుండాల మార్చి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన నిరుపేద వంచ నరసయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత, వైస్ చైర్మన్ ఈరసారపు యాదగిరి గౌడ్ లు శనివారం నాడు నరసయ్య కుటుంబానికి బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఉప సర్పంచ్, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## మన కృషి అగ్రిడౌన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఐలయ్య





**యాదగిరిగుట్ట మార్చి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని పాత గుట్టకు వెళ్లే రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మన కృషి అగ్రి డ్రోన్ సెంటర్ ను శనివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి అగ్రి డ్రోన్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టడం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అగ్రి డ్రోన్ ల ద్వారా పంటలపై మందులు పిచికారి చేయడం, ఎరువులు వేయడం, పంటల పరిస్థితిని పరిశీలించడం వంటి పనులను తక్కువక సమయంలో, తక్కువ ఖర్చుతో చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధానం వలన రైతుల శ్రమ తగ్గడంతో పాటు దిగుబడులు పెరగడానికి అవకాశాలు మెరుగుగా ఉన్నాయని అన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి యువత ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో తేవడం, రావడం గ్రామీణ అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అగ్రి డ్రోన్ కేంద్రం నిర్వాహకులు ఎమ్మెల్యేను సాల్వలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు....

## తోపుగని చెరువులో గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల



**యాదగిరిగుట్ట మార్చి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగని చెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్న సందర్భంగా శనివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి చెరువు నిండేల ప్రణాళికలను రూపొందించి, ప్రజలకు, రైతులకు నీరు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువు నిండడంతో పరిసర ప్రాంతాల చెరువులు కూడా నింపేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యాదగిరిగుట్ట నుండి వంగపల్లి, రామాజీపేట, తాళ్లగూడెం తదితరంగా 15కు పైగా గ్రామాలకు చెరువులు నింపి నీరు అందే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. చెరువులు నిండడంతో రైతులకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని చెప్పారు. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు, ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు ఆల్ ది బెస్ట్



**మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో గత 9సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థుల పరీక్షల కోసం మా గ్రామం నుండి బొమ్మలరామారం సెంటర్ వరకు ఎలాంటి ఇబ్బంది పడకుండా సమయానికి చేరుకునే విధంగా ఉచితంగా రవాణా సౌకర్యాన్ని వారికి కావాల్సిన ఎగ్జామ్స్ మెటీరియల్స్,విద్యద్యార్థుల ప్రతిబను గుర్తించే విధంగా టెన్త్ క్లాస్ ఫస్ట్ 1ర్యాంక్ వచ్చిన వారికి 5000,రెండవ ర్యాంక్ 3000, థర్డ్ ర్యాంక్ 2,000 రూపాయల ఆర్థిక సహాయం గ్రామ సర్పంచ్గా ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం 8వార్డ్ సభ్యులైన కొమ్ము నగేష్ గారు విద్యార్థులకు ప్రత్యేకంగా ఎగ్జామ్స్ ప్యాడ్స్,ఇతర మెటీరియల్ ఇచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

ఐఎఫ్టియు డిమాండ్...




**భూదాన్ పోచంపల్లి మార్చి 14. (అఖండభూమి న్యూస్):** కార్మిక వర్గానికి తీరని నష్టం కలిగించే నాలుగు లేబర్ బోర్డులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు మార్చి 16 జిల్లా కలెక్టర్ కార్యాలయం, 23న హైదరాబాద్లోని లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిర్వహించారు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పివైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ కోరారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ఆయన హమాలీ కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమం సందర్భంగా ముద్రించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గానికి అన్యాయం చేసే లేబర్ కోడ్లను ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు పోతగల్ల నరసింహులు, గోరుగంటి యాదయ్య, తగ్గెళ్ల సత్తయ్య, సైదుగాని లచ్చయ్య, కల్లూరి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.,..

# 17న పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం




**భువనగిరి మార్చి 14. (అఖండభూమి న్యూస్):** భారత ప్రభుత్వ ఎం ఎస్ ఎం ఈ, అభివృద్ధి, సౌకర్యం కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని మార్చి 17న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం నాడు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరయ్యేవారు ఎంఎస్ఎంఈ, డీఎఫ్ఓ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ సుమతి, చరవాణి నెంబర్ 9885003202, యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ ఎన్ఎస్డిసి మందుల శ్రావణ్ కుమార్ 849939109 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# హైదరాబాదులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులకు అవార్డు ప్రదానం చేస్తున్న నారా భువనేశ్వరి





**కాకినాడ జిల్లా జగ్గంపేట హైదరాబాద్ మార్చి 14:** హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లోఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పడి 29 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో అత్యధిక సార్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన సందర్భంగా రక్తదాతలకు అవార్డులు ఇవ్వడం జరుగుతుంది. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ రాష్ట్రవ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అందులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం లో ఎక్కువ సార్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎన్టీఆర్ ట్రస్ట్ కు రక్తం అందించడం జరిగింది. శనివారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జ్యోతుల నెహ్రూసతీమణి జ్యోతుల మణి దంపతులను ఘనంగా సత్కరించి మేమెంటో సర్టిఫికెట్టు అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ, రక్తదాన శిబిరాలు, మహిళ సాధికారత, పేద విద్యార్థులకు ఉన్నత విద్య వంటి సేవ కార్యక్రమాలను చురుకుగా అమలు చేస్తోంది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 29 సంవత్సరాలుగా జగ్గంపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరలలో వందలాదిమంది పాల్గొని రక్తదానం చేశారని వారందరికీ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నెహ్రూ అన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు కానుకలు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి










**బెల్లంపల్లి మార్చి 14(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శనివారం బాబు క్యాంప్ జామ మసీద్లో తెలంగాణ ప్రభుత్వం ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఇఫ్తార్ విందులో ఉపవాస విరమణ చేశారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేసి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రంజాన్ పర్వదినం ఐక్యత,సహనం, సేవాభావాన్ని గుర్తు చేసే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి మెలసి జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే గొప్ప పండుగ రంజాన్ అని తెలిపారు. ఈ నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు. ముస్లిం సోదరులు ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. నియోజకవర్గంలోని నిరుపేద ముస్లింలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత సామరస్యానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారన్నారు. ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ తోడుగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రంజాన్ పండుగ ముస్లిం సోదరుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ఇఫ్తార్ నిర్వాహకులను అభినందించారు. ప్రజా ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమాన గౌరవం ఇస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరేటి రాజేశ్వరి,బెల్లంపల్లి మండల తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్,బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు,కౌన్సిలర్లు,మైనార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# యాదగిరిగుట్ట లో రెడ్డి సంక్షేమ సంఘం పంక్షన్ హాల్  తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం ఈ రోజు జరిగింది







**మార్చి 14 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణకు చెందిన ప్రముఖ మహిళా నాయకురాలు, సామాజిక కార్యకర్త మరియు కవయిత్రి  మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ గౌరవనీయులైన తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు రాం ప్రసాద్ రావు అన్న గారికి, స్టేజీపై ఉన్న పెద్దలందరికీ, ఈ సభకు విచ్చేసిన సంఘ సభ్యులందరికీ, మీడియా మిత్రులకు, పత్రికా విలేకరులకు పేరు పేరున నా హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతూ నా పేరు మంజుల పత్తిపాటి. నేను గతంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పనిచేశాను, ముందుగా ఒక విషయం చెప్పుకోవాలి --- నేను ఒక కరణం ముద్దుబిడ్డను అని చెప్పుకోవడం నాకు గర్వకారణం,  ఈ రోజు జరుగుతున్న ఈ సమావేశం సాధారణ సమావేశం కాదు. ఇది మన చరిత్రను గుర్తు చేసే సమావేశం అని అన్నారు.  ఒకప్పుడు గ్రామ గుండెల్లో వెలుగులు వెలిగించిన చేతులు మనవి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన అడుగులు మనవి, న్యాయం చెప్పిన స్వరం మనది. కానీ ఈ రోజు పరిస్థితి ఏమిటి? గ్రామాల్లో మనకు ఉన్న పరపతి తగ్గిపోయింది. కొన్ని చోట్ల అవమానాలు కూడా ఎదుర్కొంటున్నాం అని అన్నారు.  ఒకప్పుడు పులిలా జీవించిన మనం, ఇప్పుడు పిల్లిలా బ్రతుకుతున్న పరిస్థితి వచ్చింది. దానికి ప్రధాన కారణం ఏమిటంటే --- మన మధ్య ఐక్యత లేకపోవడం. మనలో చాలా మందిలో ఒక భావన పెరిగింది --- "నేను లాభపడకపోయినా పర్వాలేదు, నా పక్కవాడు లాభపడకూడదు" అనే భావన. ఈ భావనతో మన సమాజం ముందుకు వెళ్లదు. ఒకరి బాధ అందరి బాధ కావాలి. ఒకరి విజయం అందరి విజయం కావాలి. అప్పుడే మన సమాజం బలపడుతుంది, అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.  ఈ సమావేశం కేవలం మన కోసం కాదు. మన తర్వాతి తరం మనలాగే కష్టాలు పడకూడదనే సంకల్పంతో జరుగుతున్న సమావేశం అని నేను భావిస్తున్నాను. మనము విడిపోయితే మన చరిత్ర మసకబారుతుంది. మనము కలిస్తే మన చరిత్ర మళ్లీ ప్రకాశిస్తుంది. ఒక మహిళగా నేను చెప్పేది ఒక్కటే --- ఇంటిని నిలబెట్టేది మహిళ అయితే, మన సమాజాన్ని నిలబెట్టేది ఐక్యత. అందుకేమన చేతులు మళ్లీ కలవాలి. మన స్వరం మళ్లీ గర్జించాలి అని పిలుపునిచ్చారు.  మన మధ్య దూరం పెరుగుతుందని, మన గౌరవం మెల్లగా తగ్గిపోతుందని గ్రహించిన మన అందరి ప్రియమైన బంధువు, గౌరవనీయులు బండారు రాం ప్రసాద్ రావు అన్న గారు, ఈ సమావేశం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం. వారి కృషి వల్లనే ఈ రోజు మనం అందరం ఒకే వేదికపై కలిసే అవకాశం వచ్చింది. అందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ నా మాటలను ఇక్కడ ముగిస్తున్నాను అని  జై హిందూ! జై తెలంగాణ! అంటూ ముగించారు  ఈ కార్యక్రమంలో గౌరవనీయులు చకిలం అనిల్ కుమార్ గారు  చందుపట్ల వెంకటేశ్వర రావు గారు  కరణం నాయకులు అందరూ పాల్గొన్నారు

# యుద్ధాల ప్రభావం, పెరుగుతున్న గ్యాస్ ధరలు

ఇబ్బందుల్లో ప్రజలు....

భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం దేశ ప్రయోజనాలకు విరుద్ధం....

యూరియా యాప్ ను తొలగించి, పాత విధానంలోనే యూరియాను సరఫరా చేయాలి....

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి....

ఎమ్మెల్సీ సత్యం డిమాండ్....









**భువనగిరి మార్చి 14.(అఖండభూమి న్యూస్):** యుద్ధాల పేరుతో ప్రజలపై పారాల మోతే విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మానుకొని, దేశ ప్రజలందరికీ వంట గ్యాస్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశం పేరబోయిన మహేందర్ అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత్, అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన అన్నారు. అమెరికా విధించిన సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం గట్టి వైఖరి అవలంబించలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశ ఆర్థిక వ్యవస్థ పై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని ధోరణి, లొంగుబాటు రాజకీయాల వలన వాణిజ్య ఒప్పందం దేశానికి అగ్ని పరీక్ష గా మారిందని అన్నారు. ఈ ఒప్పందం కారణంగా దేశీయ పరిశ్రమలు దెబ్బ తినే ప్రమాదం ఉందని చెప్పారు.  ఒప్పందం వలన రైతులు, చిరు వ్యాపారులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వలన స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ తగ్గిపోతుందని తెలిపారు. ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యుల ఎన్నికలలో సిపిఐ పార్టీ అధిక స్థానాలలో పోటీ చేసి, విజయాలు సాధించే దిశగా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో వ్యవసాయ సాగు కోసం రైతులకు సబ్సిడీపై అందించే యూరియా యాప్ విధానం అమలు చేయడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. యూరియా యాప్ పై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో ఎరువులు పొందడంలో రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పాత విధానంలోనే పారదర్శకంగా ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రజా ఉద్యమాలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించి, ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు గోదా శ్రీరాములు, కురుమీద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, బచ్చనగోని బాలయ్య, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, పల్లె శేఖర్ రెడ్డి, చిగుళ్ల లింగం, ఏషాల అశోక్, కల్లేపల్లి మహేందర్, గాదెగాని మాణిక్యం, దుబ్బాక భాస్కర్, అన్నేమైన వెంకటేష్, ఊట్కూరి నరసింహ, రేఖల శ్రీనివాస్, సిలివేరు దుర్గయ్య, లక్ష్మయ్య, గోరేటి రాములు, ఎలగందుల అంజయ్య, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, ఆలేటి బాలరాజ్, జేల్ది రాములు, ఎల్లంకి మహేష్, ఉప్పల శాంతి కుమార్, ఇంజ హేమలత, ఆరే పుష్ప, వడ్లకొండ భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు....

# 30 ప్లస్ తమన్నాతో షష్ఠిపూర్తి హీరో వేషాలేమిటో

**ఇప్పుడు దబాంగ్ టూర్ లో సల్మాన్ ఖాన్ తో కలిసి వేదికపై డ్యాన్సులు వేస్తున్న తమన్నా వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది.**



కథానాయికలు తమకంటే వయసులో చాలా పెద్ద హీరోలతో రొమాన్స్ చేయడం చూస్తున్నదే. స్టార్ల మధ్య వయసు వ్యత్యాసం అన్నివేళలా చర్చనీయాంశంగా మారింది. వయసు మీరిన వృద్ధులతో చాలా చిన్న వయసు నటీమణులతో జత కడుతున్నారు. దీని కారణంగా మహిళలను కేవలం కోరికలు తీర్చుకునే వస్తువులుగా మారుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజాల నుంచి సల్మాన్ , అక్షయ్ కుమార్ వరకూ తమకంటే చిన్న వయసులో ఉన్న హీరోయిన్లతో నటించారు. ఇక మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియా 33 వయసులో 72 ఏళ్ల రజనీకాంత్ సరసన నటించారు. దాదాపు తనకంటే డబుల్ వయసుకు మించి ఉన్న హీరో సరసన తమన్నా నటించింది. జైలర్ లో రజనీతో కనిపించింది. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! ఇప్పుడు దబాంగ్ టూర్ లో సల్మాన్ ఖాన్ తో కలిసి వేదికపై డ్యాన్సులు వేస్తున్న తమన్నా వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూశాక ఇద్దరి మధ్యా వయసు అంతరం గురించి చాలా గుసగుసలు మొదలయ్యాయి. సల్మాన్ భాయ్ వయసు 60.. తమన్నా వయసు 34. ఇంచుమించు సగం వయసు తేడా ఉంది. దబాంగ్ టూర్ లో తనకంటే వయసులో చాలా చిన్నవాళ్లు అయిన కథానాయికలతో సల్మాన్ భాయ్ స్టెప్పులేస్తున్నాడు. ఇది చూసి షష్ఠి పూర్తిలో ఈ వేషాలేమిటో! అంటూ సల్మాన్ భాయ్ ని నిలదీస్తున్నారు. సల్మాన్ వయసు అయిపోయింది.. అతడి డ్యాన్సుల్లో గ్రేస్ కనిపించడం లేదని కూడా కొందరు విమర్శిస్తున్నారు. రాజా సాబ్ జాతర నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందట! అయితే సల్మాన్ ఖాన్ 60వయసులో ఇప్పటికీ నటుడిగా బిజీగా ఉన్నాడు. మరోవైపు వ్యక్తిగతంగా అతడు ఇంకా బ్యాచిలర్ గానే ఉన్నాడు. తన సహచరుడు అమీర్ ఖాన్ షష్ఠిపూర్తి వయసులో తనకు తోడు కావాలంటూ మూడో భార్యను తెచ్చుకున్నాడు. అతడితో పోలిస్తే సల్మాన్ భాయ్ ఇలాంటి తప్పు చేయడం లేదు. పెళ్లెప్పుడు? అని ప్రశ్నిస్తే, ఈ వయసులో నాకు పెళ్లేమిటి? అంటూ సల్మాన్ నిజాయితీగా దాట వేస్తున్నాడు. అయితే సల్మాన్ ఖాన్ యుక్త వయసులో ఎప్పుడు పెళ్లాడాలనుకున్నా తన ప్రేయసితో ఏదో ఒక సమస్యను ఎదుర్కొన్నాడు. తాంబూలం వరకూ వెళ్లినా రెండు సంబంధాలు ఆగిపోయిన విషయం తెలిసినదే.

# రాజా సాబ్ జాతర నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందట!

## కానీ రాజా సాబ్ టీమ్ మాత్రం ఇప్పటివరకు సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ ను రిలీజ్ చేయడం లేదు.



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వస్తోన్న సినిమా ది రాజా సాబ్. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. మొత్తానికి వచ్చే ఏడాది జనవరి 9న సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. సంక్రాంతికి పలు సినిమాలు రిలీజ్ కానుండగా ఆ సినిమాలన్నీ ఆల్రెడీ ప్రమోషన్స్ ను మొదలుపెట్టాయి. రాజా సాబ్ లో 5 సాంగ్స్ కానీ రాజా సాబ్ టీమ్ మాత్రం ఇప్పటివరకు సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ ను రిలీజ్ చేయడం లేదు. ఎప్పటికప్పుడు ఫస్ట్ సింగిల్ ఇదిగో అదుగో అంటున్నారు తప్పించి పాటలను మాత్రం వదలడం లేదు. సాంగ్స్ రెడీ అంటున్నారు కానీ ఎందుకో మేకర్స్ వాటిని రిలీజ్ చేయడంలో తాత్సారం చేస్తున్నారు. రాజా సాబ్ సినిమాలో మొత్తం ఐదు సాంగ్స్ ఉండగా, వాటిలో రెండు సాంగ్స్ ను లిరికల్ వీడియోలతో సహా రెడీ చేశారట. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! నెలాఖరు లోపు ఫస్ట్ సింగిల్ ఈ రెండింటిలో అన్ని వర్గాల ఆడియన్స్ ను ఏ సాంగ్ అయితే ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని భావిస్తారో దాన్ని ముందుగా రిలీజ్ చేయాలని, ఈ నెలాఖరు లోపే ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారని కొందరంటుంటే సినిమా ఆల్బమ్ మొత్తాన్ని రెడీ చేసి, ఒకేసారి జ్యూక్ బాక్స్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నరని మరికొందరు అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలోని ఓ సాంగ్ గురించి ఇప్పుడందరూ తెగ మాట్లాడుకుంటున్నారు. తమన్ సంగీతంలో వస్తున్న రాజా సాబ్ లో ఓ జాతర సాంగ్ ఉందని, ఆ సాంగ్ వెండితెరపై నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని, రీసెంట్ టైమ్స్ లో ఈ రేంజ్ జాతర సాంగ్ రాలేదని మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని, స్క్రీన్ పై జాతర సాంగ్ అదిరిపోయే రేంజ్ లో ఉందని అంటున్నారు. రాజా సాబ్ సాంగ్స్ విషయంలో మేకర్స్ ఊరిస్తున్నారు తప్పించి వాటిని మాత్రం వదలకపోవడం ఫ్యాన్స్ ను నిరాశకు గురిచేస్తోంది.



# సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్!

## జబర్దస్త్ ప్రోగ్రామ్‌తో పాపులారిటీని సొంతం చేసుకున్న సుధీర్ సాఫ్ట్‌వేర్ సుధీర్ సినిమాతో హీరోగా మారాడు.

కొన్ని ప్రాజెక్ట్‌లు అనుకున్న విధంగా ముందుకు సాగవు. దానికి కారణం డైరెక్టర్‌కు, హీరోకు లేదా దర్శకుడికి, నిర్మాతకు మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ రావడం వంటి కారణాలతో ఆగిపోతుంటాయి. కొన్ని సినిమాలు అవన్నింటినీ దాటుకుని బయటికి వస్తే మరికొన్ని అక్కడితో ఆగిపోతుంటాయి. ఇలాంటి పరిస్థితే సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న గోట్ సినిమాకు ఎదురైంది. జబర్దస్త్ ప్రోగ్రామ్‌తో పాపులారిటీని సొంతం చేసుకున్న సుధీర్ సాఫ్ట్‌వేర్ సుధీర్ సినిమాతో హీరోగా మారాడు. గాలోడు సినిమా హిట్ కావడం, ప్రొడ్యూసర్‌కు లాభాలు తెచ్చి పెట్టడంతో సుడిగాలి సుధీర్‌కు హీరోగా మంచి డిమాండ్ ఏర్పడింది. ఆ డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకుని చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ల, బెక్కెం వేణుగోపాల్ గోట్ సినిమాకు శ్రీకారం చుట్టారు. సుడిగాలి సుధీర్ హీరో, తమిళ నటి దివ్యభారతి హీరోయిన్. %ూశ్రీంశీ =ఝు౦% – రాజా సాబ్ జాతర నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందట! నరేష్ కుప్పిలి దర్శకుడిగా సినిమా షూటింగ్ మొదలైంది. సాఫీగా సాగుతూ ఎండింగ్‌కు వచ్చే సమయానికి ముందే నిర్మాతలకు దర్శకుడికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయట. దీంతో దర్శకుడు నరేష్ కుప్పిలి ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడట. ఆ తరువాత నిర్మాతలే సినిమాని పూర్తి చేసి నవంబర్‌లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది. దీనికి సంబంధించిన ప్రమోషన్స్‌ని కూడా తాజాగా మొదలు పెట్టారు. వెండితెరపై 'ఐబొమ్మ' రవి కథ.. ఏం ప్లాన్ చేస్తున్నారు? అయితే ఈ ప్రమోషనల్ కంటెంట్‌పై దర్శకుడు నరేష్ కుప్పిలి సోషల్ మీడియా వేదికగా విమర్శలకు దిగడం, అందులో హీరోయిన్ దివ్యభారతిని చిలక అంటూ అవహేళనగా మాట్లాడం ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై హీరోయిన్ దివ్యభారతి తాజాగా సోషల్ మీడియా వేదిగా స్పందిస్తూ డైరెక్టర్‌పై ఘాటు వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. సెట్‌లో దర్శకుడు తనతో ఎలా బిహేవ్ చేశాడో ఈ సందర్భంగా వివరిస్తూ దివ్యభారతి ఫైర్ అయింది. మార్కెట్‌లో కొత్త మోసాలు, ఇద్దరు హీరోయిన్స్ బలి...! స్త్రీలని చిలకా లేదా మరేదైనా పదంతో పిలవడం అనేది హానికాని జోక్ కాదు. ఇలాంటి వ్యవహారశైలి స్త్రీపై లోతుగా పాతుకుపోయిన ద్వేషాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ డైరెక్టర్ ఇలా ప్రవర్తించడం ఇదే మొదటి సారి కాదు. సెట్‌లో కూడా ఇదే తరహాలో వ్యవహరించాడు. పదే పదే స్త్రీలను అవమానిస్తూ తాను నమ్మిన కళకే ద్రోహం చేశాడు. ఇలాంటి మాటలు వింటూ హీరో మౌనంగా ఉండటం నాకు తీవ్ర నిరాశను కలిగించింది. ఇకపై స్త్రీలని గౌరవించని ప్రదేశాన్ని కానీ, పనిని కానీ తాను ఎంచుకోనని, అలాంటి వాటికి దూరంగా ఉంటానని ఒక మహిళగా, ఒక కళాకారిణిగా ప్రమాణం చేస్తున్నాను%-% అంటూ హీరోయిన్ దివ్యభారతి సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సుడిగాలి సుధీర్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

# మార్కెట్‌లో కొత్త మోసాలు, ఇద్దరు హీరోయిన్స్ బలి...!





మారుతున్న టెక్నాలజీతో పాటు మోసాలు, నేరాలు సైతం మారుతూ వస్తున్నాయి. నేరగాళ్లు, మోసగాళ్లు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. అంది వచ్చిన టెక్నాలజీని ఉపయోగించుకుని మోసాలకు పాల్పడటం అనేది ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. ఈ మధ్య కాలంలో సైబర్ క్రైమ్ ఏ స్థాయిలో జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. డిజిటల్ అరెస్ట్, ఆన్ లైన్ మోసాలు ఇలా చాలానే ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా సెలబ్రిటీల పేర్లు చెప్పి మోసాలకు పాల్పడటం జరుగుతోంది. హీరోయిన్స్ ఫేస్ తో వాట్సప్ క్రియేట్ చేసి, కొందరిని సంప్రదించి వారి నుంచి డబ్బు లాగడం వంటివి చేస్తున్నారు. హీరోయిన్స్ ఫేస్ తో ఉంటే వెంటనే జనాలు కనెక్ట్ అవుతారు అనేది వారి అభిప్రాయం కావచ్చు అందుకే మోసగాళ్లు హీరోయిన్స్ ఫోటోలను డీపీలుగా పెట్టి చాటింగ్ చేయడం మొదలు పెట్టి, మెల్లగా మోసాలకు పాల్పడుతున్నారు. సుడిగాలి సుధీర్ డైరెక్టర్‌పై హీరోయిన్ ఘాటు కామెంట్స్! అదితి రావు హైదరి పేరుతో వాట్సప్... కొన్ని రోజుల క్రితం హీరోయిన్ అదితి రావు హైదరి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. ఆ పోస్ట్ లో తన పేరుతో మోసగాళ్లు వాట్సప్ క్రియేట్ చేసి చాటింగ్ చేస్తున్నారు, డబ్బులు వసూళ్లు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఫోటో షూట్ పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వారి నుంచి జాగ్రత్తగా ఉండండి. నా పేరుతో ఉన్న ఈ అకౌంట్ ను నమ్మవద్దు. అసలు ఆ వాట్సప్ నెంబర్ నాది కాదు. ఇంకా మరెవ్వరైనా ఇలా తన పేరుతో అకౌంట్ క్రియేట్ చేసి, తెలియని నెంబర్ నుంచి మెసేజ్ చేస్తే తప్పకుండా జాగ్రత్తగా ఉండండి అంటూ తన ఫాలోవర్స్ తో పాటు అందరికీ సూచించింది. అదితి రావు హైదరి పేరుతో వాట్సప్ క్రియేట్ చేయడం మాత్రమే కాకుండా డీపీగానూ ఆమె ఫోటోను పెట్టడంతో చాలా మంది అప్పటికే మోసపోయినట్టు తెలుస్తోంది. అయితే ఎక్కడ కూడా ఫిర్యాదు నమోదు కాలేదని సమాచారం. రాజా సాబ్ జాతర నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందట! శ్రియా సరన్ పేరుతో వాట్సప్... అదితి రావు హైదరి పేరుతో ఎలా అయితే వాట్సప్ అకౌంట్ క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నారో అలాగే ఇప్పుడు సీనియర్ హీరోయిన్ శ్రియ సరన్ పేరుతోనూ వాట్సప్ క్రియేట్ చేసి ఫోటో షూట్స్ పేరుతో కొందరిని సంప్రదించడం జరిగిందట. ఫోటో షూట్స్ కోసం సంప్రదించినట్లు సంప్రదించి మెల్లగా డబ్బులు గుంజే ప్లాన్ చేశారు అనేది టాక్. శ్రియ సైతం ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరుతో ఉన్న వాట్సప్ స్క్రీన్ షాట్‌ను షేర్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వీరిద్దరు చేసిన పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి. అదే విధంగా మరికొందరు హీరోయిన్స్ పేర్లతో ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. దాంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఇండస్ట్రీ వర్గాల వారు, పోలీస్ వర్గాల వారు ముందస్తుగా జనాలను హెచ్చరిస్తున్నారు. వెండితెరపై 'ఐబొమ్మ' రవి కథ.. ఏం ప్లాన్ చేస్తున్నారు? సైబర్ క్రైమ్ జాగ్రత్త... సెలబ్రిటీల పేరు పెట్టుకుని మోసాలకు పాల్పడటం కొత్తేం కాదు. కానీ ఇప్పుడు కొత్తగా ఇలా వాట్సప్ ద్వారా మోసాలకు పాల్పడటం అనేది కొత్తగా ఉందని, అందుకే జనాలు వెంటనే మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అనేది పోలీసు వర్గాల మాట. ఆన్ లైన్ ద్వారా ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే స్పందించకుండా ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిన అవసరం ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. పెరిగి పోతున్న సైబర్ క్రైమ్‌ల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ద్వారా మీరు మోసపోకుండా ఉంటారు. కనుక ఏదో సైబర్ క్రైమ్, ఎక్కడో జరిగింది అని కాకుండా ప్రతి విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ ఎన్ని విధాలుగా జరుగుతుంది, ఎన్ని రకాలుగా ఈ క్రైమ్ లు జరుగుతున్నాయి అనే విషయాలు తెలుసుకోవడం ద్వారా, మోసగాళ్ల బుట్టలో మీరు పడకుండా ఉంటారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559